

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

ఆదివారం 03, ఆగస్టు 2025 పేజీలు - 8


# నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## సూర్యాపేట, కోదాడలలో రెండు పరీక్ష కేంద్రాల ఏర్పాటు

### ఆలస్యంగా వచ్చే అభ్యర్థులను పరీక్షకు అనుమతించడం జరగదు : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్న్యూస్ : సూర్యాపేట జిల్లాలో ఆదివారం (03.08.2025) నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ తెలిపారు. శనివారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పీజీ ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు సూర్యాపేట జిల్లా నుండి మొత్తం (230) మంది అభ్యర్థులు హాజరుకానుండగా, ఇందులో సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రం నుండి (180) మంది, కోదాడలోని సనా ఇంజనీరింగ్ కళాశాల నుండి (50) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 2 కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. అభ్యర్థులను ఉదయం 7 గంటల నుండి 8.30 లోపు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 8.30 గంటలకు తప్పనిసరిగా ప్రధాన గేటును మూసి వేయడం జరుగుతుందని వెల్లడించారు. పరీక్ష ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుందని, అభ్యర్థులు ఉదయం 8.30లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షను సవ్యంగా మిగతా 3లో

# సూర్యాపేట ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## కలెక్టర్ తనిఖీ సమయంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది విధులకు గైర్హాజరు

### సమయపాలన పాటించని డాక్టర్లు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

### విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించిన జిల్లా కలెక్టర్





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని లేనట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ హెచ్చరించారు. విధులకు గైర్హాజరు కావడం, సమయపాలన పాటించకపోవడం వంటి వాటిని సహించబోమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మంచి వైద్యం అందిస్తారన్న నమ్మకంతో నిరుపేదలు ప్రభుత్వాసుపత్రులకు వస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యులపై ఉందన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సూర్యాపేట ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి తనిఖీ సమయంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది అప్పటి వరకు విధులకు హాజరుకాకపోవటం, అలాగే కొందరు డాక్టర్లు, సిబ్బంది ఆలస్యంగా విధులకు రావడాన్ని కలెక్టర్ గమనించారు. ఓపి రిజిస్టర్, డాక్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్, బయోమెట్రిక్ రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. గైర్హాజరైన, ఆలస్యంగా విధులకు వచ్చిన డాక్టర్లు, సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయా విభాగాల వారిగా ఇలాంటి వారి వివరాలతో నివేధిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటిండెంట్ శ్రవణ్ కుమార్ను ఆదేశించారు. ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని జనరల్వార్డు, జనరల్ మెడిసిన్ వార్డ్, సర్జరీ వార్డ్, ఎమర్జెన్సీ, సైక్రాటిక్ వార్డ్ తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి రోగులతో ముఖాముఖి మాట్లాడారు. అత్యవసర చికిత్స విభాగంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రోగితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని వివరాలను కనుక్కున్నారు. అనంతరం బ్లడ్ బ్యాంక్ను సందర్శించి బ్లడ్ బ్యాంక్లో ఎన్ని యూనిట్ల రక్త నిలువలు ఉన్నాయని ఆరా తీశారు. ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన సువిన్ అనే బాలుడు ఆసుపత్రికి మిగతా 3లో

# జిల్లాలో ముగిసిన ఆపరేషన్ ముస్కాన్

## 143 మంది బాలల గుర్తింపు.. 65 కేసులు నమోదు..

### బాలల రక్షణ కోసం నిరంతర తనిఖీలు నిర్వహిస్తాం..

### బాలల వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా ఎస్పీ నరసింహ





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్న్యూస్ : వెట్టిచాకిరికి, నిరాదరణకు గురైన బాలబాలికలకు, తప్పిపోయి వచ్చిన బాలలను గుర్తించి సంరక్షించడంలో భాగంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. జిల్లాలో జూలై నెలలో నెలరోజులపాటు జిల్లా పోలీసు, జిల్లా యంత్రాంగం, బాలల రక్షణ, లేబర్, రెవెన్యూ, హెల్త్ మొదలగు డిపార్టుమెంట్ల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ పూర్తి అయిన సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో టీమ్స్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు, వెట్టిచాకిరికి గురవుతున్న 143 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు, సమరక్షకులకు క్షేమంగా అప్పగించడం జరిగిందన్నారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 76 మంది బాలలు మిగతా 3లో

# 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్న్యూస్ : నిర్మాణంలో ఉన్న కోదాడ100పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి మమ్మల్ని అధికారులను గుత్తే దారులను ఆదేశించారు. శనివారం నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి ఆసుపత్రి ఆవరణలో 12 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్కు దీటుగా తీర్చిదిద్దుతానని, పేదలకు మెరుగైన మిగతా 3లో

# ఉద్యమంలో అమరులైన గీతా కార్మికుల పోరాటాలు మరువ లేనివి

## కేజీ కేస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలుగూరి గోవింద్, మడ్డి అంజిబాబు





నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆగస్టు 2 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లాలో నిర్వహించే అమరులయాదిలో సామాజిక చైతన్య యాత్ర కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడుగా పనిచేసిన అమరజీవి, ఉద్యమ నాయకుడు తోట్ల మల్సూర్ స్వగ్రామం నుండి యాత్రను ప్రారంభించినట్లు కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలుగూరి గోవింద్, మడ్డి అంజిబాబులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గౌడ,గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లాలో చైతన్య యాత్ర నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంఘం కోసం కల్లుగీత కార్మికుల కొరకు నిరంతరం అహర్నిశలు కృషి చేసిన అమరుడైన తొట్ల మల్సూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి బైకు ర్యాలీని ప్రారంభించి జిల్లాలో నలుమూలల్లో అమరులైన ధర్మ బిక్షం,వర్దెల్లి బుచ్చి రాములు, వర్థెల్లి రాములు, మండవ పెద్ద రామచంద్రయ్య, గంధం చిన్న రాములు, బెల్లంకొండ సోమయ్య, మండవ నారాయణ, బిక్కి పుల్లయ్య,శిగ కోటయ్య, కాసాని సీతారాములు, కాసాని గోవిందు, బొడ్డు పిచ్చయ్య, బట్టిపల్లి రంగయ్య,నల్లపాటి లక్ష్మీ నరసయ్య, నల్లపాటి కృష్ణమూర్తి, మండవ కోటయ్య,దేశగాని వెంకన్న, కాట్ల వెంకటయ్య, యర్రగాని వీరయ్య లను యాది చేసుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ వద్ద ఈ యాత్ర ముగుస్తుందని తెలిపారు. కల్లుగీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957 లోనే అంటే 67 సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు.కామ్రేడ్ ధర్మ బిక్షం,తొట్ల మల్సూర్ , బైరు మల్లయ్య,దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ,టిఎఫ్ టీల ఏర్పాటు,చెట్టుపై గీత కార్మికునికి హక్కు, ఎక్స్ గ్రేషియా,పెన్షన్ లను సాధించుకోవడం జరిగిందని, కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్, కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుందనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారని,ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయి.కల్లుతో పాటు నీరా,తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చని,రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు,ఎక్స్ గ్రేషియా 10 లక్షలకు పెంపు, సొసైటీకి 5 ఎకరాల భూమి,నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి చేసి, ఖిలాషాపూర్‌లో ఉన్న పాపన్న కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఖిలాషాపూర్ గ్రామానికి వెళ్ళే దారిలో ఎంట్రన్స్ ఆర్చ్ ఏర్పాటు చేయాలను డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 96 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బగాని బిక్షం, ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్, గుణగంటి కృష్ణ, బట్టిపల్లి నాగ మల్లయ్య, నోముల వెంకన్న, బుర్ర యల్ల గౌడ్, ఆకుల రమేష్, గుండగాని శ్రీనివాస్, బోడ పరుశురాములు, బోడ సైదులు, మండల నాయకులు మొగుల్ల వెంకన్న, మొగుల్ల ఉప్పలయ్య, బొడ్డు సైదులు, తోట్ల అచ్చయ్య, తోట్ల లింగయ్య, మద్దెల సురేందర్, బండపల్లి యాదగిరి, మొగుల్ల రవి, బండపల్లి శ్రీను, తోట్ల శీను, మారగాని ముత్తయ్య, బొడ్డు లక్ష్మయ్య పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## – మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు

## – ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని మత్తుపదార్థాలను అరికట్టాలని సోషల్ బెట్టింగ్ యాప్లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మిర్యాలగూడలో ముగిసింది. ఈ సందర్భంగా ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులని అలాంటి యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. సరదాల కోసం చెడు అలవాటును నేర్చుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. చిన్నప్పటినుంచి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలు ఎదిగేందుకు యువత కృషి చేయాలని కోరారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ దూరంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్లను ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. మంచిగా చదివి ఉన్నత స్థానాలు ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రాంతాలలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు యువత అర్థం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో పెరిగిపోతున్న గంజాయి, డ్రగ్స్ సోషల్ మీడియా యాప్ల విషయం పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో యువతను మతం, మతోన్మాదం వైపు మళ్ళించే ప్రయత్నాలు పాలకులు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకి పెరిగిపోతుందని ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. దీనికి తోడు గంజాయి, డ్రగ్స్, సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్ ల ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భూతాన్ని తరిమికొట్టే విధంగా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి యువత ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిపికొట్టేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మువ్వా రామారావు, సామాజికవేత్త డాక్టర్ మునీర్, సిపిఎం జిల్లా నాయకులు వినోద్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరుశురాములు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పతాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లా బిక్షం, వదూద్, శ్రీను నాయక్, ఆశీర్వాదం, రవి నాయక్, నాగేంద్రప్రసాద్, ఐద్వా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

***ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర***

గంజాయి, డ్రగ్స్ అరికట్టాలని సోషల్ మీడియా బెట్టింగ్ వ్యాపాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం జులై 24న జిల్లాలో యువ చైతన్య సైకిల్ యాత్రను చేపట్టారు. నకిరేకల్‌లో ప్రారంభమైన యాత్ర 25 మండలాలు 6 మున్సిపాలిటీలు 450 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టారు. ఊరువాడ తిరుగుతూ గ్రామాలలో ఉన్న పాఠశాలలో అవగాహన సదస్సులో నిర్వహిస్తూ చైతన్య పరిచారు. మండల కేంద్రాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో సైకిల్ యాత్ర చేపడుతుండగా ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యాత్రకు మద్దతు తెలిపారు. గ్రామస్థాయిలో విస్తరించిన గంజాయి డ్రగ్స నిర్మూలన కోసం డివైఎఫ్ఐ చేపట్టిన యాత్రను పలు అభినందించారు. చివరిగా శనివారం మిర్యాలగూడలో యాత్ర ముగిసింది. ముగింపు సభ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యాత్ర చేపట్టిన నాయకులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శాలువ పూలదండలతో సత్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ల మహేష్ ఆధ్వర్యంలో యాత్ర బృంద సభ్యులు పుల్లెంల శ్రీకర్, వి.మహేష్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, గద్దపాటి సుధాకర్, పోకుల శశిధర్, బొడ్డుపల్లి నరేష్, రాజేష్, సాయి తేజ యాత్రలో ఉన్నారు.

## ఎరువుల దుకాణాలను

# ఇంచార్జ్ ఎడిఎ, తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం, పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఇన్చార్జి ఎడిఎ, మండల రెవెన్యూ ఆఫీసర్ తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వాటిలో భాగంగా డీలర్లు స్టాక్ రిజిస్టర్ నోటీస్ బోర్డులు విధిగా నిర్వహించాలని రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలని సూచించారు యూరియాను ఎమ్మార్పీకి మించి అమ్మినట్లయితే ఎరువుల యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. మండలంలో యూరియా తగినంతగా ఉందని రైతులు ఎవరూ కూడా యూరియా గురించి సంకోచించవలసిన అవసరం లేదని సూచించారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం

చిట్యాల, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పడంతో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ ల మాజీ అధ్యక్షులు మర్రి రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన 4779 జీవోను రద్దు చేసి ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు, జీతాలు పెంచుట, పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, పే స్కేల్ తదితర విషయాలలో సానుకూలంగా స్పందించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీ శాఖ మంత్రి ధనసరి సీతక్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్యలుపరిష్కారం అయ్యే విధంగా కృషి చేసిన డాక్టర్ సంజీవరెడ్డి, నాగన్న గౌడ్‌లకు అభినందనలు తెలిపారు.

# నాసా స్పేస్ కాంటేస్ట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ఘనవిజయం

## – విజేత జాబితాను ప్రకటించిన శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎజిఎం టి సతీష్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన నాసా స్పేస్ కాంటేస్ట్ టెస్ట్‌లో 2024 – 2025లో శ్రీ చైతన్య పాఠశాల ప్రాజెక్టు స్పేస్ హోటల్ చౌటుప్పల్ శాఖకు ప్రస్తావన పొందింది. ఈ విజేతల జాబితాను శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎజిఎం టి.సతీష్ శనివారం ప్రకటించారు. పాఠశాల ఆవరణంలో ప్రదానోపాధ్యాయురాలు శ్వేత బాన్స్ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎజిఎం టి సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల నూతన ఆలోచనలతో కూడిన ప్రాజెక్టు పాఠశాలకే కాకుండా రాష్ట్రానికి కూడా గర్వకారణమని విద్యార్థులను ప్రశంసించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహించిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు శ్రీ చైతన్య విద్యా సంస్థల తరుపున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐఎం వెంకట్ రెడ్డి, హైస్కూల్ కోఆర్డినేటర్ రఘువంశీ, అకాడమిక్ డీన్ దుర్గా ప్రసాద్, ఎఓ గోపిచంద్, నాసా ఇంచార్జ్ రమణి పాల్గొన్నారు.



సూర్య



# నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి



చండూరు, మేజర్‌న్యూస్ : నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడి మరో మారు మానవత్వం చాటుకున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల రమేష్ గౌడ్‌కి హృదయ స్పందన తక్కువ ఉండటంతో అత్యవసరంగా పేస్ మేకర్ అమర్చాల్సిన అవసరం పడింది. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలా అని ఆలోచిస్తుండగా గ్రామానికి చెందిన వ్యక్తులు రమేష్ పరిస్థితిని రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విషయాన్ని తెలుసుకున్న రాజ్ గోపాల్ రెడ్డి ఆసుపత్రికి అయ్యే లక్ష రూపాయలు అందజేసి ఆ నిరుపేద కుటుంబాన్ని నిలబెట్టారు. రాజ్ గోపాల్ రెడ్డి ఆపదలో సహాయం చేసి ప్రాణం నిలబెట్టడంతో ఆ నిరుపేద కుటుంబం చేతులెత్తి నమస్కరిస్తు జీవితాంతం రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన డిపిఓ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం చోక్ల తండా, బబ్లు నాయక్ తండా, రుస్తాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శనివారం జిల్లా పంచాయతీ అధికారి సునంద పరిశీలించారు. అనంతరం నర్సరీలను, ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు కొండయ్య, అల్తాఫ్, సుప్రజ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ సమాన్ నిధి విడుదలను వీక్షించిన ఏఈఓ

## - పీఎం కిసాన్ 20వ విడుత నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : రైతన్నల కోసం పెట్టుబడి సహాయంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కిసాన్ సమాన్ నిధి 20వ విడుత నిధులను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మునుగోడు మండలం పులిపలుపుల రైతు వేదికలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, ఎండి రఫీక్, ఎఫ్ బిఓ డైరెక్టర్స్, రాంబాబు, రైతులు దాసరి రాములు, ఖమ్మంపాటి యాదయ్య, పాపయ్య, దోటి వెంకటేశ్వర్లు, సోమగోని సంతోష్, ముక్కాముల లక్ష్మమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# దాతృత్వం చాటిన వనమాల మహేష్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన ఎర్ర మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మునుగోడు యువజన నాయకుడు వనమాల మహేష్ తక్షణమే స్పందించారు. 5000 రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ కృష్ణ, నడిమింటి పర్వతాలు, సీఎం యాదయ్య, నడిమింటి కృష్ణయ్య, నడిమింటి సైదులు, పెంటి నర్సింహ, నడీమింటి ముత్తయ్య, నాగిరెడ్డి ఒంటెద్దు, నహీం,జిల్లా వెంకటేష్, కృష్ణయ్య, ఏలేగపెల్లీ స్వామి, చెక్క సురేష్, ఎర్ర మల్లేష్, ఒంటెద్దు యాదిరెడ్డి, జిల్లా సురేష్ పాల్గొన్నారు.

# శ్రీరాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన గుడిసెల శ్రీరాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు, కిష్టయ్య, యువజన అధ్యక్షుడు బూడిద శిరీష్, చామకూర మదారు, చామకూర వీరస్వామి, గోడిసెల శ్రీరాములు, భీమగాని సురేష్, గడ్డం సాయి, మోత్కూపల్లి బాలకృష్ణ, తండ వెంకటేష్, మార్క శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకోవాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకుని ముందుకు వెళ్లాలని ప్రేరణ వక్తలు వీర వల్లి శ్రీలత, సరికొప్పుల నాగేశ్వరరావులు సూచించారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రాయిని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగమణి, ఉపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ ముందస్తు వేడుకలు




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల పట్టణ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ ముందస్తు వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఇరువురు స్వతహగా తయారుచేసిన స్నేహ బంధానికి గుర్తుగా ఫ్రేండ్ షిప్ బ్యాండును ఒకరికొకరు ధరించి తమ స్నేహం చిరకాలంగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలుపుకున్నారు. విద్యార్థులు స్నేహనికి సంబందించిన పాటలు పాడి, నాట్యాలు చేశారు. స్నేహం గొప్పతనాన్ని చక్కగా ఉపన్యాసించారు. ఈ సందర్బంగా గ్రీన్‌గ్రోవ్ విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ-అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మనిషి జీవతంలో అత్యున్నతమైన బంధం స్నేహ బంధమని కొనియాడారు. స్నేహనికి కుల, జాతి, మత, వర్ణ భేదాలు, ధనిక పేద, ఆడ మగ ,భేదాబిప్రాయలు లేకుండా కల్మషం లేని మనుషుల మనస్సుల కలయికని తెలిపారు. ప్రపంచమంతా వసుదైక కుటుంబంగా కలిసిమేలిసి ఉండాలని ఆక్షాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి, అద్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గోన్నారు.

# ఎన్నికల పై విద్యార్థులకు అవగాహన



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని ఎస్ వి ఒలంపియాడ్ ఐఐటి ఫౌండేషన్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎన్నికల విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మాక్ పోలింగ్‌ను నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వి విద్యాసంస్థల కరస్పాండెంట్ ముత్తినేని సైదేశ్వర రావు, వైస్ చైర్మన్ గద్దె రఘు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మార్క్ పోలింగ్ అనంతరం విద్యార్థులతో కరస్పాండెంట్ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

రాజపేట, మేజర్‌న్యూస్ : మండలలోని దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గోడిసెల శ్రీరాములు ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ వేర్వేరుగా పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు, శ్రీరాములు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి మృతి చెందిన సంఘటన బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి గోపాల్, నాయకులు సంధిలా భాస్కర్, ఎర్రగోకుల జశ్వంత్, పల్లె సంతోష్, కోలనుపాక రాజు, మల్లేష్, కిష్టయ్య, స్వామి, సురేష్ గౌడ్, మోత్కుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.



# తల్లిపాల వారోత్సవాలు



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు అని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించడం వలన బిడ్డలో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడి టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని గానుగబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ఆరునెలల వయస్సు వచ్చేంత వరకు కూడా తల్లిపాలను మాత్రమే తాగించాలన్నారు. బిడ్డ కడుపులో ఉండగా తల్లి ఆకుకూరలు, కూరగాయలు అధికంగా తింటే తలి ఆరోగ్యంతో పాటు కడుపులోని బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి ఆయా గోవిందమ్మ, గర్బిణి స్త్రీలు,బాలింతలు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** తల్లిపాలు అమృతంతో సమానం. శిశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి



సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు క్రమం తప్పకుండా తాపించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద అన్నారు. శనివారం తమ్మడపల్లి గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి తల్లిపాల వారోత్సవాలపై గర్భిణీలకు ఆమె అవగాహన కల్పించారు. శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఈనెల ఏడవ తారీఖు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించేందుకు ఐసిడిఎస్ సిద్ధమైందని ఆమె తెలిపారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి గర్భిణీలకు అవగాహన కల్పిస్తారని ఆమె తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత తో పాటు అనుబంధ ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలను సైతం భాగస్వామ్యం చేస్తున్నట్లు వారు అన్నారు.

**ముర్రుపాలు ఎంతో మేలు**

బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలు శిశువుకు కచ్చితంగా స్థాపించాలని గర్భిణీలకు తెలిపారు. ఈ పాలలో మాంసకృతులు, ప్రోటీన్లు, ఎసిడిఈకే విటమిన్, కొవ్వు చక్కర పదార్థాలు బిడ్డకు అందుతాయని వారు వివరించారు. ఇవన్నీ శిశువుకు రోగ నిరోధక శక్తి పెంపొందించేందుకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. రెండు సంవత్సరాలకు క్రమం తప్పకుండా తల్లిపాలు పట్టించాలని తెలిపారు. బిడ్డ ఎరుగదలతో పాటు తల్లి రొమ్ము క్యాన్సర్‌కు గురికాకుండా ఉంటుందని గర్భిణీలకు ఆమె వివరించారు. తల్లిపాలు సులభంగా జీర్ణం అవుతాయని శిశువుకు మలబద్ధకం, కడుపునొప్పి సమస్యలు తలెత్తమన్నారు. పాలు పుష్కలంగా రావాలంటే గర్భిణీ సమయం నుండి బలవద్ధకమైన ఆహారం ప్రోటీన్లు విటమిన్లు ఉన్న ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఈ సందర్భంగా గర్భిణీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, పంచాయతీ సెక్రటరీ అనూష, ఏఎన్ఎం ఛాయా లక్ష్మీదేవి, ఫైవ్ మిన, అంగన్వాడి టీచర్ సాలమ్మ, ఆశ కలమ్మ, తల్లులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరి స్తాం. ఇందుకోసం అంగన్వాడీ టీచర్లు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. కాన్పుకు దగ్గర్లో ఉన్న గర్భిణీలకు తల్లిపాల విశిష్టత గురించి తెలియజేస్తాం.



**చింతపల్లి :** ఈనెల ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని చింతపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ. సక్కుబాయి ఒక ప్రకటనలో తెలిపారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపడం వలన ఎంతో ఉపయోగం ఉంటుందని, తల్లికి బిడ్డకు మంచిదని, తల్లి పాలు తాగడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాదని, రెండు సంవత్సరాల వరకు తల్లులు పిల్లలకు పాలు తాపాలని ఆమే సూచించారు. తల్లిపాలు తాగడం వలన పిల్లలకు అస్తమా, ఎలర్జీ లాంటి వ్యాధులు రావని అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**మునుగోడు :** బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలనీ చల్మెడ అంగన్వాడి





టీచర్ బొడ్డు సునీత బాలింతలకు తెలిపారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని చల్మెడ గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు చాలా శ్రేష్టమైనవని, ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. డబ్బా పాల కంటే తల్లి పాలే శ్రేష్టమైనవి అన్నారు.అనంతరం పోషణ అభియాన్‌లో భాగంగా 30 నెలలు నిండిన చిన్నారులకు సాముహిక అక్షరవ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పీ.భారతమ్మ బాలింతలు, గర్భిణీ స్త్రీలు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

## ఆదివాసుల హత్యాకాండను నిలవరించాలి





నూతనకల్, మేజర్‌న్యూస్ : మావోయిస్టులతో కేంద్రం శాంతి చేర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కాల్పుల విరమణ ప్రకటించాలని ఆదివాసుల హక్కుల పోరాట సంఘీభావ వేదిక కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ చత్తీస్ ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, అబూజ్ మడ్ అటవీ సంపదను, ఖనిజ సంపదను, కార్పొరేట్లకు, అదాని, అంబానీలకు, దోచిపెట్టడానికి మావోయిస్టుల పేరుతో 3,4 కిలోమీటర్లకు ఒక పోలీస్ క్యాంపును ప్రతి 9 మంది ఆదివాసులకు ఒక సైనికున్ని ఏర్పాటు చేసి ఆదివాసుల జీవితాలను శాసిస్తూ ఇజ్రాయిల్ సాంకేతిక డ్రోన్ల సహాయంతో వైమానిక దాడులతో గత 18 నెలల కాలంలో 57 ఎన్‌కౌంటర్లలలో 600 మందిని హత్య చేశారని, దీనితో డిఆర్జి, బిఎస్‌ఎఫ్, సిఆర్పిఎఫ్, ఎస్‌ఆర్‌జి సైనికులను వినియోగించి హత్యకాండను జరపడం రాజ్యాంగ వ్యతిరేకమని,అది అప్రజాసామిక చర్య అని తీవ్రంగా మండిపడ్డారు. రాజ్యమే హింసాత్మకమని లేకపోతే ఈ రాజ్యానికి కొన్ని లక్షల మంది సైనికులు, పోలీసులు ఎందుకని ప్రశ్నించారు.ఈ అమానుషమైన ప్రక్రియను నిలిపివేయాలంటే మనమంతా ఐక్యమై పార్టీలకతీతంగా బ్రాహ్మణ, హిందూ,ఫాసిజమునకు వ్యతిరేకంగా ఐక్య సంఘటన ద్వారా మండలాల నుండి ప్రజలంతా ఏకమై ఉవ్వెత్తున ఉద్యమిస్తే తప్పకుండా మనం విజయం పొందుతామని అన్నారు. మండల కేంద్రం నుండి తెలంగాణ రాజధాని హైదరాబాదు వరకు మీ నుండి పోరుకేక ఆనాటి బి.ఎన్.రెడ్డి, చాకలి ఐలమ్మ, మారోజు వీరన్న ను కన్న పోరుగడ్డ నుండే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ భద్రయ్య సభ అధ్యక్షత వహించగా నారాయణరావు, పాశం యాదగిరి, ఆవుల నాగరాజు, నల్లెడ మాధవరెడ్డి, అంబటి నాగయ్య, వేనేపల్లి పాండురంగారావు, యాదగిరిరావు, కొత్తపల్లి శివకుమార్, గంట నాగయ్య, కందాల శంకర్ రెడ్డి, తొట్ల ప్రభాకర్, పేర్ల నాగయ్య, రాంబాబు, మధు, పంగ రవి, బట్టు రామచంద్రయ్య, సైదులు, సిహెచ్.సుధాకర్, రామయ్య, రాఘవులు, జనార్ధన్, లింగయ్య పాల్గొన్నారు.

## బిజేపి ప్రభుత్వం ఇస్తున్న

# ఎన్ఎఫ్‌బిఎస్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంచడం సిగ్గుచేటు

## గోపగాని ప్రసాద్ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఎన్ఎఫ్‌బిఎస్ పథకం కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబ సభ్యులకు 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఉద్దేశ్యంతో బీజేపీ ప్రభుత్వం నిర్ణయించి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాల్సి ఉండగా ఆ చెక్కులను కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ప్రచారం చేసుకుంటూ అట్టి ప్రొజీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేస్తున్నారనీ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్ అన్నారు. అధికారులు కూడా వీరికి సహకరిస్తూ లబ్ధిదారుల చేతికి ఇవ్వాల్సిన ప్రొజీడింగ్ కాపీలను కాంగ్రెస్ నాయకుల చేతికి ఇస్తున్నారు. అధికారులు అధికారుల పనిచేయకుండా కాంగ్రెస్ నాయకులలాగ పని చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా లేదని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కర్రె శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి పలుగుల సురేష్,బండకింది సాయి, కర్రె శ్యామ్ కుమార్, గడ్డమీది శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ జ్యోత్స్న

# మున్సిపల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాలను పర్యవేక్షించడానికి చిట్యాల మున్సిపల్ కార్యాలయాన్ని సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ జ్యోత్స్న శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలు పరుస్తున్న విధానాన్ని మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనును అడిగి తెలుసుకున్నారు. పురపాలక పరిధిలోని కుంట సమీపంలో చెట్టు నాటారు. తదనంతరం పురపాలక పరిధిలోని కంపోస్ట్ యార్డ్, నర్సరీ, డీసిల్టేషన్, అమృత్ 2. 0లో భాగంగా చేపడుతున్న ట్యాంకుల నిర్మాణాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.శ్రీను, మేనేజర్ ఫాతిమా, మున్సిపల్ ఏఈ గౌతమ్ రాజ్, ఆర్ఐ సుమన్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రవణ్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశాలకు ఆహ్వానం

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశాలకు బాల, బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ వెల్ఫేర్ అధికారి కె దయానంద రాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వెల్ఫేర్ కార్యాలయం (కలెక్టరేట్ కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఎఫ్3) సూర్యాపేట నందు దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది ఆగష్టు 8వ తేదీ అని 01.06.2018 నుంచి 31.05.2019 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులని తెలిపారు. దరఖాస్తుదారులు కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, పాస్ ఫోటోలు జత చేయాలని, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఆగష్టు 11వ తేదీన లాటరీ పద్ధతిలో ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 6309765141ను సంప్రదించాలని కోరారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన రాంపల్లి భాస్కర్ గౌడ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ సంధర్భంగా భాస్కర్‌గౌడ్‌తో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబానికి 57500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితుడు భాస్కర్‌లేని లోటు తీర్చలేనిదని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విధ్యార్థులు శంకరయ్య, ఆర్. కొండల్ రెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, పోలగౌని వెంకటేష్ గౌడ్, ఈ. గోపినాధ్, బండ వెంకటేష్ గౌడ్,ఎమ్. శేఖర్, కె. పద్మజ, శ్రీవాణి, బేతాళ మంజుల, నెల్లుట్ల సుజాత, కాటెపల్లి శ్యాంసుందర్ రెడ్డి,డి. బాలయ్య నాయక్, దుబ్బాక రామకృష్ణ, పసుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు మెంబర్ బాసారం బిక్షపతి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మరణించారు. ఆయన కుటుంబానికి చిలకమర్ గణేష్ మాదిగ 5000 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తూడి నారాయణ, బర్రె వెంకటేష్, యాదగిరి,నరసింహ, బాసారం బాబు తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణ వల్ల సిబ్బంది ఒత్తిడికి లోనవవద్దు

## జిల్లా కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః నిరంతరం విధుల నిర్వహణ వల్ల పోలీసు సిబ్బంది ఒత్తిడికి లోనవవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నూతనంగా నిర్మించిన వాలీబాల్ కోర్టును జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. పోలీసు సిబ్బంది శారీరక ధృడత్వం ముఖ్యమన్నారు. సమయం ఉన్నప్పుడు వ్యాయామం చేయడం ఆటలు ఆడడం మంచిదన్నారు. క్రీడలు శారీరక దృడత్వానికి మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఒత్తిడి దూరం చేయడం, ఫిట్నెస్ కాపాడడం కోసం సిబ్బంది సంక్షేమంలో భాగంగా క్రీడా మైదానం నిర్మించినట్లు వివరించారు. సిబ్బంది క్రీడామైదానాలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. అనంతరం సిబ్బందితో కలిసి కలెక్టర్, ఎస్పీ ఉల్లాసంగా వాలీబాల్ ఆడి సిబ్బందిలో ఉత్సాహం నింపారు. కోర్టు ఏర్పాటు కృషి చేసిన ఆర్ఎస్సైలను, సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, సిఐలు వెంకటయ్య, రాజశేఖర్, ఆర్ఐ నారాయణ రాజు, ఆర్ఎస్సైలు సురేష్, రాజశేఖర్, కె అశోక్, యం అశోక్, మహేష్, సాయిరాం, అన్వర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది ఉన్నారు.




# ప్రజాపాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

## - సన్నబియ్యం పథకం చారిత్రాత్మక పథకం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రజాపాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా,18వ వార్డు మాజీ కౌన్సిలర్ అట్లూరి మంజులహరిబాబు అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన తెల్లరేషన్ కార్డులను వారు లబ్ధిదారులకు అంద చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నీటి పారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమారెడ్డి సహకారంతో సన్నబియ్యం ఒక చారిత్రాత్మక పథకమన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయిందన్నారు. చరిత్రలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పథకం తెలంగాణలో అమలవు తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9 వేల కోట్ల రూపాయల రైతుభరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేసిందన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వమన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల నుండి 10 లక్షలకు పెంచిందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డులు అందచేస్తుందని వారు అన్నారు.కార్యక్రమంలో జక్కుల మల్లయ్య, బెల్లంకొండ వెంకటనారాయణ,సమ్మెట సుబ్బ రాజు,కోల మట్టయ్య,బొడ్డు గోవిందరావు, ముశం సత్యనారాయణ,చిన్నం శ్రీనివాస్,గంజి శివ,షేక్ ముస్తఫా, మోహిన్, లబ్ధిదారులు వసంత, భవ్య, రెహమత్‌బేగం,అనిత,ఈశ్వరీ, వెంకటనరసమ్మ, లింగమ్మ,పద్మ, కరీమా,యశోద,గీత,శిరీష పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః లయన్స్‌క్లబ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో 2025-2026 సంవత్సరానికి గాను శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి చార్టెడ్ ప్రెసిడెంట్, డిస్ట్రిక్ చైర్‌పర్సన్ లయన్ కొణతం సీతారాంరెడ్డికి సభ్యత్వాన్ని అందచేసి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌లో సభ్యత్వం అనేది సేవా మార్గాలకు ఒక ద్వారమని,సేవ చేయడం ద్వారా కలిగే మానసిక సంతృప్తి అమ్మూల్యమైనదన్నారు. లయన్స్‌క్లబ్‌లో చేరి సమాజానికి సేవ చేయాలన్నారు.కార్యక్రమంలో చల్లా ప్రభాకర్‌రెడ్డి, షేక్ యూసూఫ్, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకును సాగర్ నుంచి తరలించవద్దు

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటి పరిధిలో హిల్‌కాలనీలో ఉన్న కెనరా బ్యాంకును సాగర్ నుంచి తరలించవద్దని బ్యాంకు ఖాతాదారులు కోరుతున్నారు.గత కొన్ని దశాబ్ధాలుగా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో సాగర్ ప్రజలకే కాకుండా సాగర్ చుట్టూ పక్కల ఉన్న గ్రామాల, తండాల రైతులకు సేవలందించిన కెనరా బ్యాంకును అనుముల మండలం హాలియాకు తరలించడానికి రంగం సిద్ధమైంది.ఈ విషయాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయంలో కూడా తెలియజేస్తూ ప్రస్తుతం కెనరా బ్యాంకు ఉన్న భవనాన్ని త్వరలో అప్పగిస్తామని తెలియజేసినట్లు తెలుస్తుంది.గత





రెండుమూడు నెలల క్రితమే ఈవిషయం వెలుగులోకి వచ్చిన ఖాతాదారుల నుండి నిరసనలు రావడంతో ఆగిపోయింది. కెనరా బ్యాంకును అనుముల మండలం హాలియాకు తరలిస్తున్నట్లు బ్యాంకు బయట గోడలకు నోటీస్‌బోర్డును అతికించారు.దీంతో బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలు చేయాలంటే సాగర్ నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హాలియాకు వెళ్లాలా అని ఆందోళన చెందుతున్నారు. వేల మంది ఖాతాదారులు ఉన్న నాగార్జునసాగర్ కెనరా బ్యాంకును వేరే ప్రాంతానికి తరలించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఈ బ్యాంకులో చుట్టూ పక్కల ప్రాంతాల రైతులు, సాగర్‌లోని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాతాదారులుగా ఉండి సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యాంకును తరలిస్తున్నారని తెలుసుకుని ఆందోళనకు గురవుతున్నారు. సాగర్ నుండి కెనరా బ్యాంకును హాలియాకు తరలించడం కంటే హాలియాలోనే మరో కొత్త బ్రాంచ్‌ను కెనరా బ్యాంకు వారు ఏర్పాటు చేసుకోవాలని ఖాతా దారులు కోరుతున్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవంలదిస్తున్న కెనరా బ్యాంకును సాగర్ నుండి తరలించవద్దని స్థానిక ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయ నున్నట్లు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

# పిఎం కిసాన్ నగదు బదిలీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రంలో 20వ విడత పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి యోజన పథకం నగదు బదిలీ కార్యక్రమం ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి పథకం యొక్క 20వ విడత నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారని తెలిపారు. దేశంలోని 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమచేశారని, తెలంగాణ రాష్ట్రానికి దాదాపు రూ.30,48,742 లక్షలకు పైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది అన్నారు. భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉందని, కావున వ్యవసాయంలో తీసుకవచ్చే కొత్త శాస్త్రీయ పద్దతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. భారతదేశ జనాభా రోజురోజుకు పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే పథకాలను, సబ్సీడీలను అందిస్తుందన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా వరితో పాటు కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటికోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు నరేష్,కిరణ్, మాధూరి,ఆదర్శ్, అక్షిత్, సుగంధి. నరేష్, ఏవో ప్రీతంకుమార్, వెంకటేశ్వర్లు, రైతులు, డీలర్స్ పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శన వేళల పొడగింపు



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నాగార్జున సాగర్‌లోని బుద్ధవనం సందర్శన వేళలను పొడగించినట్లు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు సందర్శకులను అనుమతించేవారని, సాగర్‌డ్యామ్ గేట్ల ద్వారా నీటి విడుదల జరుగుతున్న సందర్భంగా పర్యాటకుల రద్దీ పెరగడంతో పర్యాటకుల సౌకర్యార్థం బుద్ధవనం సందర్శన వేళలను రాత్రి 8 గంటల వరకు పొడగించినట్లు ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు లబ్ధిదారులకు సూచించారు.శనివారం తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలోఉన్నాయని, ఇంకా నిర్మాణం ప్రారంభించని ఇండ్లు ఎన్ని ఉన్నాయని అని ఎంపిడిఓ లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు నిర్మాణాపు పనులు పూర్తి అయినంత వరకు లబ్ధిదారులకు వాళ్ళ అకౌంట్‌లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సిమెంట్, ఇటుక, స్టీల్ తక్కువ ధరకు మాట్లాడి ఇప్పిస్తున్నారా అని, తక్కువ ధరకే ఇప్పించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, హౌసింగ్ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కార్యదర్శి నాగరాజు, నాయకులు బాలు, ఇండ్ల లబ్దదారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బరిగెల వెంకయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



చందూరు, మేజర్‌న్యూస్ : రైతు సేవా సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బరిగెల వెంకయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం కొండాపురం గ్రామంలో బరిగెల వెంకయ్య స్మారక స్థూపా విష్కరణ చేసి, అనంతరం గ్రామ కార్యదర్శి గడ్డం నవీన్ అధ్యక్షతన జరిగిన రెండవ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ బరిగెల వెంకయ్య కమ్యూనిస్టు పార్టీ నిబద్ధతగల కార్యకర్తని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన లేని లోటు సిపిఐ పార్టీకి తీరనిదన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం, కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం నిరంతరం పోరాటం చేసిన బరిగెల వెంకయ్య లేని లోటు ఈ ప్రాంతానికి తీరనిదన్నారు. పార్టీ చేసిన ప్రతి పోరాటంలో వెంకయ్య ముందుండేవాడన్నారని గుర్తుచేసుకున్నారు. వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు, మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, ఇరిగి సంజీవ, బండమీద వెంకన్న, దోటి వెంకన్న, కర్నాటి వెంకటేశం, సిహెచ్ ఉషయ్య,గడ్డం పరమేశ, ఇరిగి గోపయ్య, బోయపల్లి అంజయ్య, గడ్డం యాదయ్య, బరిగెల శ్రావణ్ కుమార్, వెంకయ్య కుమారులు సైదావెంకట దాస్, మోహన్ దాస్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించిన జర్నలిస్టులు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ నియోజకవర్గ మహా న్యూస్ రిపోర్టర్ తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్. చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూస్ ఎండీ మారెళ్ల వంశీకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహా న్యూస్ కేవలం రాజకీయ వార్తలే కాకుండా టీవీ చానెల్‌తో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ఇలా సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయం అని కొనియాడారు. సమాజహితం సనాతన ధర్మంతో సామాజిక కార్యక్రమాలు చేస్తూ. మిగిలిన వారికి ఆదర్శంగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ఇతరత్రా కార్యక్రమాలను వివరించి అందరి మన్ననలు పొంది. రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పని చేస్తూ నిష్పక్షపాతికంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు చెరుకుపల్లి శ్రీకాంత్, చీమచంద్రశేఖర్, ఏపూరి సునీల్, బండ్ల దాస్, కొమ్ము వెంకటేష్, ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కో ఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి శ్రీకాంత్, ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ప్రహరిగోడ నిర్మించాలి

## ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర డిమాండ్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సైకిల్ యాత్ర చింతపల్లికి చేరుకోవడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు.నరేష్, కంభంపాటి. శంకర్ మాట్లాడుతూ చింతపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. ఈ యొక్క పాఠశాలకు చుట్టు ప్రహరి గోడ లేకపోవడంతో విషసర్పాలు, మరియు పశువులు, ఆకతాయిలు పాఠశాలలకు వచ్చి పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులకు అటంకం కలిగించే విధంగా ఉందని అన్నారు. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ తన వ్యక్తిగత నిధుల నుంచి చింతపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు చుట్టూ ప్రహార కూడా నియమించాలని అన్నారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఇప్పటివరకు దుప్పట్లు ఇవ్వలేదని ఒక జత యూనిఫామ్ ఇచ్చి రాష్ట్రప్రభుత్వం చేతులు దులుపుకుందని అన్నారు. రాష్ట్రంలో పాలకులు మారినా ప్రభుత్వాలు మారిన పేద మధ్యతరగతి విద్యార్థుల బతుకులు ఏమాత్రం మారడం లేదని సందర్శన సైకిల్ యాత్ర ఆవేదన వ్యక్తం చేసింది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం తాగుతున్న సైకిల్ యాత్ర విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులతో కలిసి బలమైన సమరశీల విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య, బుడిగ వేంకటేష్, స్పందన, కోరే రమేష్, మరుపాక కిరణ్, ముస్కు రవిందర్, రాకేష్, వినోద్, జగన్, వీరన్న, శంకర్, నవదీప్, ప్రణిత్, భార్గవ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# టైం స్కూల్‌లో కౌన్సిల్ ఎలక్షన్స్




హాలియా, మేజర్‌న్యూస్ : స్థానిక హాలియా మున్సిపాలిటీలోని టైం స్కూల్లో కౌన్సిల్ ఎలక్షన్స్ జరపడం జరిగింది. ఎలక్షన్స్‌లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ విభాగాలలో ఎలక్షన్స్ జరిగినవి. విద్యార్థులకు ఓటింగ్ విధానం పై అవగాహన, ప్రభుత్వం ఏర్పడే విధి విధానాలు విద్యార్థులకు ఇప్పటినుండే అవగాహన వచ్చేలా ఈ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఎన్నికల అధికారులుగా పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి ఎలక్షన్ కమిషనర్‌గా పాఠశాల ప్రిన్సిపల్ వర్ష, రిటర్నింగ్ అధికారిగా ఊర విజయ్ కుమార్ జిల్లా ఎన్నికల అధికారిగా వర్కాల శ్రీధర్ రెడ్డి, ప్రిసైడింగ్ అధికారిగా రమేష్ రెడ్డి, ఎలక్షన్ అబ్జర్వర్లుగా సైదులు, శ్రీ వాణి, టీ.కార్తీక్, భార్గవి, ఆస్మా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.శనివారం గుర్రంపోడ్ మండలంలోని కొప్పోల్ గ్రామ క్రాంతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అర్హులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆరెస్ హయాంలో ఏ ఒక్క పేదవారికి రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో అనేక సంక్షేమ పథకాలు పొందలేక పోయారని,ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరాలనే ఉదేశ్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు. ఎన్నికల్లో హామీ ఇయ్యకపోయినా సన్న బియ్యం ఇచ్చి పేదల ఆకలి తీరుస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లు కూడా విడతల వారీగా అర్హులకు అందిస్తామని, ప్రభుత్వం ప్రతిక్షణం పేదప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నజీర్, హకీమ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య,మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్ము శీను, సూదిని జగదీశ్ రెడ్డి, సీనియర్ నాయకులు చనమళ్ళ జగదీశ్ రెడ్డి, కంచర్ల విజయందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చనమళ్ళ యాదవ రెడ్డి, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు, కొప్పోల్ మాజీ ఎంపిటీసీ ఆవుల వెంకన్న, మాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



